We learn How to talk
from some persons,
and how not to talk from
some persons

- *Winston Churchill*

డా॥ బి.వి. పట్టాభిరామ్ Ph.D

# COMMUNICATIONS

## కమ్యూనికేషన్స్ మీ విజయానికి పునాది

ఎమెస్కో

## ఇందులో...


| | | |
|---|---|---|
| 1. | సంభాషణ ఎలా ప్రారంభించాలి? | 5 |
| 2. | మాట్లాడేకళ మీకు తెలుసా? | 11 |
| 3. | నేను క్షేమం – మీరూ క్షేమం | 17 |
| 4. | 'రాజీ'కి మారుమాట 'సారీ' | 29 |
| 5. | మాటా – మంతీ | 35 |
| 6. | కమ్యూనికేషన్స్‌లో కోపం పనికిరాదు. | 41 |
| 7. | కాలాన్ని బట్టి కమ్యూనికేషన్స్ మారాలి | 47 |
| 8. | ఆరు బంగారు సూత్రాలు | 53 |
| 9. | పెద్దల కలహాలు – పిల్లలపై ప్రభావం | 59 |
| 10. | కాదని చెప్పటం మీకు తెలుసా? | 65 |
| 11. | మీరు – మీ కమ్యూనికేషన్ | 71 |

మీరు చిరునవ్వుతో
ఎదుటివారి భావాలను
అర్థం చేసుకుని
దానికి తగ్గట్టుగా
సంస్కార మర్యాదలతో
నిజాయితీగా, చక్కని పదాలతో,
తగిన స్వరంతో, క్లుప్తంగా,
అందంగా మీ మనసులోని మాట
ఎదుటివారికి చెప్పండి

# కమ్యూనికేషన్స్ మీ విజయానికి పునాది

COMMUNICATION

## సంభాషణ ఎలా ప్రారంభించాలి?

మీరు రైల్లో వెళ్తున్నారు. బాగా రష్‌గా ఉంది. ఒకరి మొహాలు ఒకరు చూసుకుంటున్నారు. కానీ ఎవరూ నోరు మెదపడం లేదు. నిశ్శబ్దం భరించలేనంతగా ఉంది. ఆ సమయంలో ఒక ముష్టివాడు వచ్చి పాట పాడినా, బఠాణీల మనిషి వచ్చి పలకరించినా బావుంటుందనిపించేలా ఉంది. అలాంటప్పుడు మీరు సంభాషణ ప్రారంభించాల్సి వస్తే ఎలా మొదలెడతారు? ఒకసారి ఆలోచించండి.

అటువంటి సమయంలో మీరు చాలా జాగ్రత్తగా ఆచితూచి మాట్లాడాలి. ఇది చదువుతుంటే చాలా సింపుల్‌గా అనిపించవచ్చు. కానీ, అది ఆషామాషీ వ్యవహారం కాదు. How to start Conversation అనే పుస్తకంలో రచయిత, సంభాషణ ప్రారంభించడంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో వివరించాడు. వాటి ప్రకారం మనం కూడా ప్రారంభిస్తే విజయం మనదే. ఎందుకంటే ఏ వ్యక్తి ఐనా మాట్లాడే మొదటి మాటను బట్టి ఎదుటివారు అతని వైఖరిని అంచనా వేస్తారు. అందుచేత జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలి.

ఉదాహరణకు రైల్లో మీ పక్క వ్యక్తిని పలకరించడానికి మీరు అతనివైపు తిరిగి లేదా దగ్గరకు తిరిగి "సార్... మీది లవ్ మేరేజా? అరేంజిడ్ మేరేజా?" అన్నారనుకోండి. మరుక్షణం మిమ్మల్ని రైల్లోంచి కిందకు తోసెయ్యడమో, లేదా పిచ్చివాడిని చూసినట్లు చూసి లేచి వెళ్ళిపోవడమో చేస్తాడు. లేదా మరో ప్రశ్న "సార్! మీ ఖాతా ఏ బ్యాంకులో ఉంది? ఎక్కౌంటు నెంబరు ఎంత?" అని చూడండి. దీని ఫలితం ఇంకా ఘాటుగా ఉండవచ్చు. "మన కులం ఏంటిసార్?" అన్నా కూడా అంతే అవమానం జరుగుతుంది. మనకు పరిచయం ఉన్నవారితో ఏం మాట్లాడినా ఫరవాలేదు కానీ, కొత్తవారితో మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడాలి.

## గరాటు పద్ధతి (FUNNEL TYPE)

కొత్తవారితో సంభాషణ ప్రారంభించేటపుడు గరాటు పద్ధతి శ్రేయస్కరం అంటారు సైకాలజిస్టులు. గరాటు పైభాగం చాలా వెడల్పుగా... రాను రాను కిందకు వచ్చేసరికి చిన్నగా అయిపోతుంది. అదేవిధంగా మనం మాట్లాడేటపుడు కూడా, మొదట్లో వ్యక్తిగత విషయాలు కాకుండా జనరల్ విషయాలతో ప్రారంభించాలి.

ఉదాహరణకు రైల్లో వెళ్తున్న విషయమే తీసుకుందాం. మొదట్లో మాట్లాడగలిగే విషయాలు నాలుగయిదు ఉన్నాయి. "నమస్కారం – మీరు

ఎక్కడికి వెళ్తున్నారు?”
“ఎక్స్యూజ్‌మి...టైమెంతయింది?”
“ఏమిటిసార్ ఇక్కడ
వర్షాలెక్కువగా ఉన్నాయి?”
(వాతావరణం ఎలా ఉంటే అలాగ)
“ఏం సార్... ఈ ట్రైన్ బాగా
లేటుగా వెళ్తుంది?”...
ఇలా ప్రారంభించినందువల్ల
ఇరుపక్షాలకు ఆరోగ్యంగా ఉంటుంది.
మరో విషయం. మీరు ఈవిధంగా మాట
ప్రారంభించగానే అవతలి వ్యక్తి వెంటనే
సంభాషణలోకి దిగుతాడను కోకండి. మన
మాజీ ప్రధాన మంత్రిలాగా బుర్ర ఊపి,
అరనవ్వు విసిరి మౌనంగా వుండవచ్చు. అంటే
అతను మాటకారి కాదు కానీ వింటాడు.
తనవైపు ఏక్షన్ ఉండదు.




కొన్ని సమస్యలను కాలమే పరిష్కరిస్తుందనే తత్త్వం అతనిది. అటువంటప్పుడు మీరే గరాటు పద్ధతిలో, సబ్జెక్టుని రాజకీయాలు, షేర్లు, సినిమాలు, టీవీలు, దేశం పాడయిపోతుందని వాపోవడం, పిల్లల్లో క్రమ శిక్షణ లోపించడం వంటి విషయాలు ప్రారంభించండి. ఎక్కడో ఒకచోట ఆయన దొరుకుతాడు. అక్కడి నుండి మీ ఇష్టం. మీకెంతమంది పిల్లలు? భార్యలు? ఇలా ఏదైనా అడగొచ్చు. కాబట్టి సంభాషణ ప్రారంభించడం కూడా ఒక కళ అని గుర్తించాలి. అయితే మాట్లాడే సమయంలో ఎల్లవేళలా మీ ముఖం మీద చిరునవ్వు ఉండితీరాలనే విషయం మర్చిపోకండి.